ntnews.com
నమస్తే తెలంగాణ
శనివారం 4 నవంబర్ 2023



# ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- చొప్పదండిలో వర్తక, వ్యాపార సంఘం నాయకులతో సమావేశం

చొప్పదండి, నవంబర్ 3: స్థానికుడినైన తనను మరో సారి ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ కోరారు. మండల కేంద్రంలోని వర్తక, వ్యాపార సంఘ భవనంలో వర్తక వ్యాపార సంఘం నాయకులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో చేనేత కార్మికులను సరిగ్గా పట్టించుకోకపోవడంతో రోజుకొక చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉండేవని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు రైతు బీమా తరహాలో చేనేత బీమా సౌకర్యాన్ని కల్పించి చేనేత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు చెప్పే మాటలు నమ్మవద్దని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, కౌన్సిలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లూరి గంగరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, నాయకుడు చీకట్ల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


రామడుగు: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ సతీమణి దీవెన


కొడిమ్యాల : నల్లగొండలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ,జడ్పీటీసీ

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం


రామడుగు: గుండిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ గుండి మానస-ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 3: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో బడుగు, బలహీన వర్గాలకు లబ్ధి చేకూరేలా ఉందని పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ సతీమణి దీవెన పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆమె మండల నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. మండల కేంద్రంతో పాటు గుండి, రామడుగు, వెంకట్రావుపల్లె, మోతె, గోలి రామయ్యపల్లి, కొరటపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత-లక్ష్మణ్, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మీకిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, దాసరి రాజేందర్ రెడ్డి, పూడూరు మల్లేశం, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొడిమ్యాల, నవంబర్ 3: నల్లగొండ గ్రామంలో బీఆర్ఎస్ ప్రచార జోరు సాగింది. ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, ఎంపీటీసీ చీకట్ల సింధూ ఇంటింటికీ తిరుగుతూ చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రెడ్డవేణి మల్లేశం, నాయకులు చీకట్ల మహేందర్, గజ్జల నవీన్, కొత్తూరి మధుకర్, కొలాపురి జగన్, మ్యాకల శ్రీకాంత్, తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

గంగాధర, నవంబర్ 3 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూపర్‌వైజింగ్ అధికారి నిర్మల సూచించారు. కురిక్యాల సింగిల్ విండో ఆధ్వర్యంలో కొండన్నపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజింగ్ అధికారి నిర్మల మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. సింగిల్ విండో సీఈవో ప్రభాకర్, సెంటర్ ఇన్‌చార్జి విక్రమ్, రైతులు కూస కనకరాజు, మామిడి అశోక్, తొర్రికొండ కిషన్, రేండ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్ 4: చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ మల్లేశం, సూపర్‌వైజర్ శ్రావణ్ కుమార్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగావు, సహకార సంఘం సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి, మిల్లర్లు మల్లికార్జున్, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేశ్, హమాలీలు రైతులు పాల్గొన్నారు. అలాగే, ఆర్నకొండ సహకార సంఘం పరిధిలోని ఆర్నకొండ, రాగంపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సంఘం కార్యదర్శి చీకటి కుమారస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు విభాగం సభ్యులు సత్యారెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, గంటల విద్యాసాగర్ రెడ్డి, కుక్కల మల్లయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు అమరగొండ గంగయ్య, మురళి, సహకార సంఘం సిబ్బంది రవి, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


చొప్పదండి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెటింగ్ అధికారి

చొప్పదండి (రామడుగు), నవంబర్ 3: రామడుగు మండలం వెలిచాల, గోపాల్‌రావుపేట మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార శాఖ నోడల్ అధికారి ఎండీ జలాలొద్దీన్ అక్బర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ రాజేశం, పాక్స్ సెక్రటరీ మల్లేశం, సెంటర్ ఇన్‌చార్జులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## చింతల్లపల్లి గ్రామస్తుల తీర్మానం


తీర్మాన కాపీని మండల నాయకులకు అందిస్తున్న సర్పంచ్

కొడిమ్యాల, నవంబర్ 3: చింతల్లపల్లి గ్రామస్తులు కారు గుర్తుకు ఓటు వేస్తామని శుక్రవారం తీర్మానించారు. ఈ మేరకు తీర్మాన కాపీని మండల నాయకులకు అప్పగించారు. మండల నాయకులు అంతకుముందు గ్రామంలో తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, గ్రామ సర్పంచ్ మల్యాల మహిపాల్, ఎంపీటీసీ సామల్ల లక్ష్మణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ అంకం రాజేశం, పాదం శ్రీనివాస్, రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొడిమ్యాల, నవంబర్ 3: తిప్పాయిపల్లి, చెప్యాల, అప్పారావుపేట, కొడిమ్యాల, రామ్‌సాగర్, హిమ్మత్‌రావుపేట, చింతల్లపల్లి గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏవో పర్లపల్లి జ్యోతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం రాజు, సీసీలు వీరకుమార్, శ్రీనివాస్, స్వరూప, ఏఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, గ్రీష్మ, శ్రీలత, కార్యదర్శులు బుచ్చయ్య, పావని, శేఖర్, వీవోఏలు సుజాత, మంజుల, మౌనిక, స్వప్న, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

మల్యాల, నవంబర్ 3: మండలకేంద్రంలోని మార్కెట్ యార్డు, ముత్యంపేట, లంబాడిపల్లి, తాటిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడీఏ చంద్రప్రకాశ్, ఐకేపీ ఏపీఎం చిన్నరాజయ్య, ప్యాక్స్ సీఈవో మిట్టపట్ల గోవర్ధన్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కొడిమ్యాల, నవంబర్ 13: మండల కేంద్రానికి చెందిన కంచర్ల లక్ష్మి (85) ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను చొప్పదండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, వైస్ ఎంపీపీ ప్రసాద్, నాయకుడు ఏలేటి నర్సింహారెడ్డి, తదితరులున్నారు.

## సుంకెకు మద్దతుగా ఎన్ఆర్ఐల ప్రచారం

గంగాధర, నవంబర్ 3: మండలంలోని ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన బొల్లాడి లక్ష్మారెడ్డి-రజిత దంపతులు పదేళ్లుగా ఆస్ట్రేలియా దేశంలో ఉంటున్నారు. లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ ఆస్ట్రేలియా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నాడు. కాగా, బీఆర్ఎస్ తరపున ప్రచారం చేయడానికి ఇస్లాంపూర్‌కు వచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు నెల పాటు చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవిశంకర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు. కాగా, ఇస్లాంపూర్‌లో ఎమ్మెల్యే రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

గంగాధర, నవంబర్ 3: వేములవాడకు చెందిన ఆవును భాస్కర్ గత నెల 27న తన సెల్ ఫోన్‌ను మండలంలోని ర్యాలపల్లిలో పోగొట్టుకుని గంగాధర పోలీస్ సేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా, వివరాలను సీఈఐఆర్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసి పోలీసులు విచారణ చేశారు. ఫోన్ ఐయంఈఐ నంబర్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేశారు. ఫోన్ దొరికిన వ్యక్తి సిమ్ కార్డు వేయడంతో వివరాలు గంగాధర పోలీస్ స్టేషన్‌కు చేరాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకుని శుక్రవారం గంగాధర పోలీస్ స్టేషన్‌లో బాధితుడు భాస్కర్‌కు అందజేసినట్లు ఎస్ఐ అభిలాష్ తెలిపారు. ఫోన్ అందజేసిన పోలీసులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

గంగాధర, నవంబర్ 3: కొండన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని న్యాలకొండన్నపల్లికి చెందిన నిమ్మనవేణి కొమురయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం సర్పంచ్ రేండ్ల జమున-శ్రీనివాస్ పరామర్శించి, రూ.5 వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ సర్పంచులు మేచినేని నవీన్‌రావు, విజేందర్‌రెడ్డి, దామోదర్ తదితరులున్నారు.